నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

జాతీయ ఖోఖో క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

బాల్కొండ, ప్రభాతవార్త



జాతీయ కోకో క్రీడాకారిని ఏ సృజన కేజీబీవీ బాల్కొండ పూర్వ విద్యార్థికి నిషిత గ్రూప్ అధినేత నాయకుడు సంతోష్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది... డిసెంబర్ చివరి వారంలో వెస్ట్ బెంగాల్లో నిర్వహించే జాతీయ స్థాయి జూనియర్ ఖో – ఖో పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరచాలని అలాగే రాబోయే టోర్నమెంట్లలో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి భారతదేశంలోని అత్యుత్తమ క్రీడా సంస్థ అయినటువంటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా గుజరాత్ అకాడమీలో శిక్షణ పొందడం ఎంతో ఆనందదాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ గ్రామ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఎంపీటీసీ నాయకుడు పద్మ కిషన్, శ్రీనివాస్, కోచ్ మధు,తదితరులు పాల్గొన్నారు.

కోరికలు తీర్చే కొచ్చేరి మైసమ్మ

నస్రుల్లాబాద్ (ప్రభాతవార్త)

నస్రుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామ శివారులో వెలసిన కొచ్చరి మైసమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చి మైసమ్మ తల్లి చుట్టుపక్కల గ్రామాలు ఇతర జిల్లాల నుండి మరియు మహారాష్ట్ర కర్ణాటక నుండి కొచ్చరి మైసమ్మ కు కొబ్బరికాయలు ముడుపులు ఒడిబియ్యము చెల్లించారు. మైసమ్మ తల్లికి ప్రత్యేకంగా పూజలు పాల్గొంటారు. అమ్మవారు దగ్గర జాతర లు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

1978 నుండి పద్మశాలీలతో అనుబంధం ఉంది

సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త

నాకు 1978 నుండి పద్మశాలితో అనుబంధం ఉందని ఆదివారం తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బాన్సువాడ పట్టణంలోని 1వ వార్డులో రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న పద్మశాలి కళ్యాణ మండపం నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్ షిండే , డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు. అనంతరం మీనా గార్డెన్ లో జరిగిన బాన్సువాడ నియోజకవర్గం స్థాయి పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో స్పీకర్ పోచారం మాట్లాడుతూ. మొదటినుంచి పద్మశాలీలు నా వెంట ఉన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల పంపిణీకి పద్మశాలీలు తయారు చేసిన చీరలనే ప్రభుత్వం అందజేస్తుంది. బీడీ కార్మికులలో అత్యధికులు పద్మశాలి మహిళలు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దయతో బాన్సువాడ నియోజకవర్గానికి అత్యధికంగా పదివేల డబుల్ బెడ్ రూం ఇళ్ళను మంజూరు చేశారు. బాన్సువాడ నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యాలయాలను నెలకొల్పుతున్నాం. ఈసందర్భంగా స్పీకర్ పోచారం ని ఘనంగా సన్మానించిన పద్మశాలి సంఘం సభ్యులు.

ఘనంగా మల్లన్న స్వామి, పద్మావతి కళ్యాణ వేడుకలు

బోధన్, డిసెంబర్11 ప్రభాతవార్త :

బోధన్ మండలంలోని ఊట్ పల్లి గ్రామంలో ఆదివారం మల్లన్న స్వామి పద్మావతి అమ్మవార్ల కళ్యాణ వేడుకలను గ్రామస్తులు కన్నుల పండువగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా మల్లన్న స్వామి పుట్టిన రోజు సందర్భంగా అత్యంత వైభవంగా వేడుకలు జరిపారు. మహోత్సవం సందర్భంగా ఆలయం దగ్గర జాతర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గీర్దావర్ గంగారెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి మల్లన్న పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు.

వైభవంగ అయ్యప్ప మహా పడిపూజ

పోతాంగల్ ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గాల సాయిబాబా ఆలయంలో శనివారం సాయంత్రం పోతంగాల్ అయ్యప్ప సేవ సమితి అధ్వర్యంలో అంగరంగవైభవంగా అయ్యప్ప పదునెట్టంపడి పూజ సామూహిక మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించరు. అయ్యప్ప దీక్షా పరులు ప్రత్యేక పూజలు చేసారు. వేదపండితులతో శబరిమల లో చేసినట్టుగా శస్త్రోప్తంగా చేసిన పడిపూజ. చుసేందుకు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయ్యప్ప స్వాముల బజన కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్వామివారికి అభిషేకం విషేష్టా మైనటువంటి పూజలు నిర్వహించరు. అనంతరం అల్పాహారం కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఇదేరోజు వైస్ ఎంపిపి గంగాధర్ పాటిల్ గారి పుట్టినరోజు కావడంతో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపరిధిలోని ప్రజా ప్రతినిధిలు మండల అయ్యప్ప స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఐదు చేతుల పోచమ్మ తల్లి పండుగ

ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 11 :

మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారము ఐదు చేతుల పోచమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బద్దం ప్రభాకర్ మాట్లాడుతూ... గ్రామంలో ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో ఆరు నెలలకు ఒక సారి పాడి పంటలు, ప్రజల ఆయురారోగ్యాలు మంచిగా ఉండాలని పండుగాకు గంగా నీళ్లు తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ క్యాషియరు గుండాల ముత్తెన్న, ఉపాధ్యక్షులు బాబులు, ఖాతాదారి శ్రీను గౌడ్, కొలిప్యాక శ్రీనివాస్, అబ్బనోళ్ల రాజన్న, తిరుపతి, కరెంటు శ్రీను,మనోజ్ కుమార్,పొడెంళ్ల మల్లయ్య, శివరాం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన సభాపతి

బాన్సువాడ రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త.

తన వీరాభిమాని గృహప్రవేశానికి ఆదివారం తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు .బాన్సువాడ మండల పరిధిలోని దేశపెట్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కోఆప్షన్ నెంబర్, బీడీ వర్కర్స్ గ్రామ అధ్యక్షురాలు నూతన గృహప్రవేశానికి సభాపతి వస్తేనే గాని నేను గృహప్రవేశం నిర్వహించనని మురాయించడంతో అభిమానానికి సభాపతి ఆకర్షితుడయ్యారు .దీంతో మంజుల గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణ్ ఎంపీటీసీ వెంకటరమణ ఉడుతల శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యంలో పాల్గొన్న నాయకులు

బాన్సువాడ రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త

శుభకార్యంలో ఆదివారం స్థానిక నాయకులు. బాన్సువాడ మండలం బోర్లం క్యాంపు గ్రామ ఉప సర్పంచ్ కొండ సాయిలు కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాస్, బాన్సువాడ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పాత బాలకృష్ణ ,మండల రైతు బంధు సమితి డైరెక్టర్ పట్లోళ్ల దేవేం దర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ శ్రీశైలం, వార్డు సభ్యులు సుభాష్ పాల్గొన్నారు.

బస్తీ దవాఖానను సద్వినియోగం చేసుకోవాలి

సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త

పాత బాన్సువాడ ప్రజలు నూతనంగా ప్రారంభించిన బస్సు దాకాలను సద్వినియోగపర్చుకోవాలని ఆదివారం తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. అనంతరం సభాపతి బాన్సువాడ పట్టణ పరిధిలోని పాత బాన్సువాడ ఛావడి వద్ద రూ. 13 లక్షలతో నూతనంగా నిర్మించిన భవనంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. పాల్గొన్న డి సి సి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డి ఎం హెచ్ ఓ లక్ష్మణ్ సింగ్, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, ప్రజలు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ. బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో రెండు బస్తి దవాఖానాలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ హరీష్ రావు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు. పేదలకు చిన్న చిన్న చికిత్సల కోసం అందుబాటులో ఉండటానికే ఈ బస్తి దవాఖానాలు ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో మొత్తం 400 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసారు. మందులు కూడా ఉచితంగా ఇస్తారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. బస్తి దవాఖానా లతో చుట్టు పక్కల నివసించే ప్రజలకు ముఖ్యంగా వృద్ధులకు ఎంతో ఉపయోగం. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బస్తీ దవాఖానాల సేవలు అందుబాటులో ఉంటాయి. నేడు బాన్సువాడ వైద్య సేవలలో ఎంతో ముందుంది. రూ. 20 కోట్లతో 100 పడకల మాతా–శిశు ఆసుపత్రి ఏర్పాటు చేయించాం. బాన్సువాడ ఏరియా ఆస్పత్రి భవనం పాతది అవడంతో రూ. 10 కోట్లతో నూతనంగా భవనం నిర్మించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవించాం, త్వరలోనే మంజూరు అవుతుంది. ఏరియా ఆస్పత్రికి మాతా శిశు ఆసుపత్రికి అనుసంధానంగా ప్రధాన రహదారిపై రూ. 3 కోట్లతో స్టీల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. నూతన డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఐ సి యు ఎన్ ఐ సి యు అంబెలెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయించాం. ఆక్సిజన్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేశాం. రోగాలు వచ్చిన తరువాత చికిత్స కాదు, ముందుగానే రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మనిషికి ఆరోగ్యకరమైన జీవనం కోసం స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీళ్ళు, పురుగు మందులు వాడని సేంద్రియ ఆహారం తీసుకోవాలి. ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా మిషన్ భగీరథ ద్వారా వస్తున్న పరిశుభ్రమైన మంచినీరు తాగాలి. స్వచ్ఛమైన ఆక్సిజన్ కోసం ప్రతి ఇంటి వద్ద పది చెట్లను పెంచుకోవాలి. మంచి పనులు చేస్తుంటే కొంతమంది ఈర్ష్యతో మాటలు మాడ్లాతుంటారు. వాళ్ళను పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

ఘనంగా వి.జి.గౌడ్ జన్మదిన వేడుకలు

బోధన్, డిసెంబర్11 ప్రభాతవార్త :

బోధన్ పట్టణంలో ఎమ్మెల్సీ వి.జి.గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సావిత్రి ఆధ్వర్యంలో ఆదివారం రాకాసిపేట్ ఎస్సీ బాలుర వసతి గృహం లోని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గౌడ సేవా సమితి బోధన్ డివిజన్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, కాలనీ వాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పద్మశాలి స్మశాన వాటికలో శ్రమదానం

ముప్కాల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ స్మశాన వాటికలో రెండవ పంథా అధ్యక్షుడు పెండేం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శ్రమదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా పద్మశాలి సంఘ%శీ% మాజీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి జోగు నర్సయ్య, సంఘ ఉపాధ్యక్షుడు జక్కం రాజేందర్, సెక్రటరీ జోగు నరేందర్, క్యాషియర్ పెంటు భూమేశ్వర్, మాజీ సర్పంచ్ నర్సింగ్ దాస్, అశోక్,దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

ఎడపల్లి, ప్రభాతవార్త

ఎడపల్లి మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలలో ఆదివారం జిల్లా కేంద్రానికి చెందిన బృందావన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈసీబిలంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బండారి నవీన్ బండారి ఉష విద్యార్థులకు రక్తహీనత చూపిస్తావం తదితర ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు అనంతరం వైట్ వ్యక్తపక్ష నిర్వహించి ఉచితంగా మందులను పంపించేశారు ఆసుపత్రిలో ఆధ్వర్యంలో పాఠశాలలో మెడికల్ గదికి కావాల్సిన వైద్య పరికరాలను అందజేయున్నట్లు వారి పేర్కొన్నారు.

పద్మశాలీల కళ్యాణ మండపానికి శంకుస్థాపన

బాన్సువాడ టౌన్ 11 ప్రభాతావార్త

పద్మశాలిల కళ్యాణ మండపానికి ఆదివారం శంకుస్థాపన చేసిన తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ పట్టణం లో ప్రారంభోత్సవాలు, భూమి పూజ కార్యక్రమం,పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి. పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే హన్మంతు షిండే ,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి ,కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ జితేశ్ వి పాటిల్ ,శ్రీ పోచారం సురేందర్ రెడ్డి. పాత బాన్సువాడ చావిడి వద్ద నూతనంగా బస్తి దవాఖానా ను ప్రారంభించారు. పద్మశాలీ కళ్యాణ మండపానికి భూమి పూజ చేసి పద్మ శాలిలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పతినిధులు, నాయకులు, కార్యకర్తలు,పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

క్రీస్తు జయంతి జాతర సంబరాలు

మెండోరా ప్రభాతవార్త :

దూదిగాం సీఎస్ఐ క్యాంపస్ లో ఘనంగా క్రీస్తు జయంతి జాతర ఉత్సవాలు జరుపుకున్నారు దూదిగాం పాస్టరేట్ గ్రామాలలోని క్రైస్తవ భక్తులు ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి దేవుని ఆశీస్సులు పొందినారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలోని సీఎస్ఐ చర్చి పాస్టర్లు. రేవా ఎం. శ్రీనివాస్, వంశి వర్ధన్,జార్జ్ క్రిస్టఫర్, ఇ. ప్రభాకర్,ఇమ్మానియేల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ జాతర సంబరాలను పురస్కరించుకొని శ్రీనివాస్ క్రైస్తవ భక్తులను ఉద్దేశించి బైబిల్ లోని ముఖ్యం శాలను బోధించాడు. ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు ఆయన మానవాళి పాపుల కోసమే. పాప క్షమాపణ నిమిత్తమై దేశంలో వెలిసిన మహనీయులు యేసు క్రీస్తు ప్రభువు సర్వ లోకానికి ఆయన సృష్టికర్త. సర్వాధికారి సర్వంతర్యామి. ఆయన తోడు ప్రజలందరికీ ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరం ప్రదర్శనతో పాటు. సిలువ వెలిగింపు. చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణాజిల్లా వారిచే యాకోబు చరిత్ర ప్రదర్శన భక్తులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఇంచార్జ్ డాక్టర్ టి. శాంతయ్య,యూత్ సభ్యులు స్త్రీల మైత్రి, కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

జిల్లా స్థాయి పోటీలలో దుబ్బ విద్యార్థుల ప్రతిభ

ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త

50వ రాష్ట్రీయ బాల విజ్ఞాన్ ప్రదర్శన 2022 నిజామాబాద్ జిల్లా స్థాయి పోటీలు స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ఈ నెల 5, 6వ తేదీలలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బ విద్యార్థులు 9వ తరగతి విద్యార్థినిలు ఇఫ్రా ఫాతిమా, ఆర్.ప్రసన్న పాల్గొన్నారు. వీరు ట్రైయాంగులర్ వాష్ రూం తయారు చేశారు. దీనిలో భాగంగా పాఠశాలలు కాలేజ్ లలో వాష్ రూం ల కొరత కారణంగా విద్యార్థులు ఎలా ఇబ్బందులు నివారించవచ్చు అనేది వీరి ఆలోచన. అంతేకాకుండా ఇదే ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బ విద్యార్థులు 9వ తరగతి విద్యార్థిని లు టీ. పూజ , ఆర్. సౌమ్య శ్రీ వీరు ఎండాకాలం లో వడ దెబ్బ బారి నుంచి తప్పించుకునే లిచల్లని గొడుగులి తయారు చేశారు.ఈ చల్లని గొడుగు ఎండా కాలం లో చాలా మందిని వడ దెబ్బ తగిలి అనారోగ్య పాలవకుండ పని చేస్తుందని వారు తెలిపారు.ఈ రెండు ప్రాజెక్టులు కూడా రాష్ట్ర స్థాయి కి ఎంపిక చేయబడ్డాయి. ఎండా కాలంలో చల్లని గొడుగు తయారు పర్యావరణ హితం వస్తువులు విభాగం లో మరియు ట్రైయాంగులర్ వాష్ రూం ప్రాజెక్ట్ మన కోసం గణితం విభాగం లో ఎంపిక కాబడ్డాయి.వీరిని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు , జిల్లా అదనపు కలెక్టర్ చంద్ర శేకర్ జిల్లా విద్య శాఖ అధికారి దుర్గా ప్రసాద్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. విద్యార్థులను మరియు ఈ రెండు ఎగ్జిబిట్ కి గైడ్ టీచర్ గా వ్యవహరించిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు చల్లా ముద్దు కృష్ణ ను దుబ్బ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యయులు జంగం గంగయ్య ఉపాధ్యాయ బృందం అభినందించారు.

గీతా జయంతిని పురస్కరించుకొని....

చందూర్ ప్రభాతవార్త:

విశ్వ హిందూ పరిషత్ నిర్వహించే బజరంగ్ దళ్ శౌర్య యాత్రను, ఆదివారం ఇందూర్ జిల్లా మోస్రా ప్రఖండ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యాత్ర ను వర్ని మండల సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మోస్రా చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి బజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ యాత్ర లో పాల్గొన్నారు. శౌర్య యాత్ర అనంతరం జరిగిన సభలో రాష్ట్రీయ స్వయం సేవక్ ఇందూర్ జిల్లా రహదారి ప్రముఖ్ మాననీయ శ్రీ దేవోళ్ళ శంకర్ ప్రసంగిస్తూ నేటి కాలంలో మాతృ భూమి రక్షణ కొరకై మరియు హిందూ ధర్మ పరిరక్షణ కై హిందువులు అందరూ సంగటితమై ఉండాలని, బానిస విదేశీ సంస్కృతిని విడనాడి సనాతన భారతీయ సంస్కృతిని అలవరుచుకోవాలని మరియు దేశ శ్రేయస్సే ధ్యేయంగా మెలగాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మోస్రా మరియు ఇతర గ్రామాల నుండి బజరంగ్ దళ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి

బిక్కనూర్, ప్రభాతవార్త

మండలంలోని రామేశ్వర్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ వివాహం కారుణ్య తో ఆదివారం జరిగింది. ఈవివాహా శుభకార్యానికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రాజి రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి మమ్మద్ ఇలియాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందిస్తా

కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 11



ఆర్యవైశ్యులకు ఏ ఇబ్బందులు ఎదురైనా తన వంతు సహాయ సహకారాలు అందిస్తా అని ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మొగిలిపల్లి ఉపేందర్ గుప్తా అన్నారు. ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మొగిలిపల్లి ఉపేందర్ గుప్తాను సన్మానించిన ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ 103/ఏ జోనల్ చైర్మన్ విశ్వనాథుల మహేష్ గుప్తా ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ గా ఇటీవలే నియామకమైన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,బిజెపి రాష్ట్ర నాయకులు మొగుల్లపల్లి ఉపేందర్ గుప్తాను ఆదివారం హైదరాబాదులోని వారి కార్యాలయంలో ఐవీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జోనల్ చైర్మన్ విశ్వనాథుల మహేష్ గుప్తా సన్మానించరు. ఈ సందర్భంగా ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మొగుల్లపల్లి ఉపేందర్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఏ ఇబ్బందులు ఎదురైనా తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ముందుంటానని, రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వైశ్యులందరూ అభివృద్ధి చెందడానికి తన వంతు తోడ్పాటు అందజేస్తానన్నారు. ఐక్యమత్యంతో కలిసి ముందుకు వెళ్ళినప్పుడే సముచితమైన స్థానం ఆర్యవైశ్యులకు లభిస్తుందని అన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన

బిక్కనూర్, ప్రభాతవార్త:

మండలంలోని తిప్పాపూర్ గ్రామ అటవీ ప్రాంతంలో ఉన్న మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ధ్వజ స్థంభం ప్రతిష్టాపన చేశారు. సందర్భంగా వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వా ములు, యాదవ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్

బిక్కనూర్, ప్రభాతవార్త:

మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ల డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణను ఆదివారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్ శాలువా కప్పి ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డాక్టర్ సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియ మితులవడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురం రాజమౌళి, మాజీ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జల బిక్షపతి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, సిద్ధగిరి తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు షురూ

చందూర్ ప్రభాతవార్త:

చందూరు మొస్రా మండలాలతో పాటు ఇతర గ్రామాలలో యసంగి వరి నాట్లు జోరుగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా కూలీలకు చేతినిండా పనీ దొరికిందనీ రైతులు పని దొరకడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల పూజలు

ఎడపల్లి, ప్రభాతవార్త

ఎడపల్లి మండలంలోని ఠాణకలాన్ గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో మల్లి కార్జున స్వామి ఆలయం వద్ద ఆది వారం గొల్ల కురుమ యాదవ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా డిసెంబర్ నెలలో మూడు ఆది వారాల పాటు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు.. ఎడపల్లి గ్రామానికి చెందిన గొల్ల ,కురుమ ,యాదవ సంఘం నాయకులు ఈ పూజల నిర్వహణ కోసం వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

మదన్మోహన్‌ను సన్మానించిన కొడాలి సురేష్

బాన్సువాడ డిసెంబర్ 12 ప్రభాతావార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ మదన్ మోహన్ ఆదివారం మర్యాదపూర్వకంగా సన్మానించిన ఏఐయుడబ్లుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడాలి సురేష్ ఈ సందర్భంగ్గా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలను సంకల్పంతో న్నా మదన్మోహన్ కు సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆయనకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పదవిని ఇవ్వడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.

ఘనంగా మల్లన్న కళ్యాణం

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గొల్ల, కురుమలు తమ ఆరాధ్య దైవం మల్లన్న జాతర మహోత్సవం రెండు రోజులుగా జరుపు కుంటున్నారు. అందులో భాగంగా ఆదివారం రోజున మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా,రంగరంగ వైభోగంగా నిర్వహించారు. స్వామివారి కల్యా ణానికి ఒగ్గు సోదరులు,గొల్ల కురుమలు బోనాలతో ఊరే గింపుగా ఆలయానికి చేరుకు న్నారు. అగ్ని గుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి తాము చేసిన తప్పులు ఏమైనా ఉంటే క్షమించాలని,అగ్ని గుండంలో నడిచారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గొల్ల,కురుమలు రంజిత్, రాజు, చిన్నారెడ్డి, బాలరాజు, నాగేష్, నవీన్, మల్లేష్, రామలింగం, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులు ఎదురైనా అంబేద్కర్ భవన నిర్మాణం ఆపొద్దు

■దళిత సంఘాల నాయకులు ■ దళిత సంఘాల ఏళ్ల కల అంబేద్కర్ భవనం ■ ఎమ్మెల్యే షకీల్‌కు దళిత సంఘాల పూర్తి మద్దతు

బోధన్,డిసెంబర్11 ప్రభాతవార్త :

ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన అంబేద్కర్ భవన నిర్మాణాన్ని ఆపవద్దని ఎమ్మెల్యే షకీల్ అమెర్ కు దళిత సంఘాల నాయ కులు కోరారు. దళిత సంఘాల పూర్తి మద్దతు ఎమ్మెల్యే షకీల్ అమెర్ కే ఉంటుందని పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బోధన్ తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయంలో దళిత సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బోధన్ పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్ళుగా ఉద్యమాలు చేసినప్పటికీ, ఒక్క నాయకుడు కూడా స్పందించిన దాఖలాలు లేవని, దళి తుల అభ్యున్నతి కై కృషి చేస్తున్న బోధన్ శాసన సభ్యుడు షకీల్ అమెర్ స్పందించి, కోటి రూపాయలతో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విష యమన్నారు. కొందరు స్థల వివాదం పేరుతో భవన నిర్మా ణాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారని వాపోయారు. దళిత కులా లతో పాటు, ప్రజా సంఘాలు, ఎస్టీ, బీసీ సంఘాలు పాల్గొని, అంబేద్కర్ భవన నిర్మాణం పై ఎమ్మెల్యే షకీల్ కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, కౌన్సిలర్లు బెంజర్ గంగారాం, దూప్ సింగ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు రామకృష్ణ, జిల్లా గోసంగి సంఘం అధ్యక్షుడు గంధం రాజేష్, బిసి సంఘం నాయకులు నక్క లింగారెడ్డి, రుద్ర సత్యనారాయణ, రజక సంఘం కన్వీనర్ కొన్నే వినోద్, అద్దంకి లింగన్న మాదిగ, వాల్మీకి సంఘం నాయకులు ముఖేష్, ఎస్టీ సంఘం నాయకులు వినోద్, ప్రవీణ్ జాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు బాలరాజు, గౌడ సంఘం నేత శంకర్ గౌడ్, కురుమ సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్, మోచి సంఘం నాయకుడు శంకర్, విశ్వ బ్రాహ్మణ(మనుమయ) పట్టణ అధ్యక్షుడు సతీష్ చారి, దళిత నాయకులు శామ్యూల్, డిస్కో సాయిలు, విజయ్, భూమయ్య, రవి, సుధాకర్, నాగయ్య, హరి శంకర్, రాములు, బస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పెన్షన్లు రూ.6వేలకు పెంచాలి

ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

సిరికొండ, ప్రభాతవార్త 11

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం కింద ఇస్తున్న పెన్షన్లను ఆరు వేయ్యిల రూపాయలకు పెంచాలని ఎమ్మా ర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. సిరికొండ మండల కేంద్రంలో ఆసరా పెన్షన్ దారుల సమావేశం ఆదివారం సంజీవ్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గోవింద్ నరేష్ మాదిగ మాట్లాడుతు. ఆసరా పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అయన డిమాండ్ చేశాడు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించాడు. అనంతరం అయన మాట్లాడుతు. కరోనా ప్రభావం వల్ల సామాన్య ప్రజల ఆర్థిక పరిస్థితులు చెల్లాచెదురయ్యాయని అన్నారు. అంగ వైకల్యం ఉన్న వికలాంగులు నిస్సాయక స్థితిలో ఉన్న వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు చేనేత, గీత కార్మికులు పరిస్థితులు దయనీయంగా తయారయ్యాయి. అందు వల్ల పెద్ద మనస్సుతో ముఖ్యమంత్రి కేసీఆర్ అర్థం చేసుకోవాలని అయన విజ్ఞప్తి చేశాడు. ప్రస్తుతం మార్కెట్ లో అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయి.ఆసరా పథకం కింద ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లు సరిపోవడం లేదు. అందు వల్ల ఆసరా పథకం కింద ఇస్తున్న అన్ని రకాల పెన్షన్లను ఆరు వేయ్యిల రూపాయలకు పెంచాలని కోరాడు . పెన్షన్ దారులలో ఒక్కొక వర్గం ఒక్కో సమస్యను ఎదుర్కొంటున్నారని ప్రతి సమస్యను పరిష్కారానికి ఆసరా పెన్షన్లను పెంచడమే మార్గమని తెలిపాడు. ఆరు వేయ్యిల పెన్షన్ల సాధనతో పాటు మిగితా డిమాండ్ల సాధన కోసం మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు. 2023 సంవత్సరం మార్చి 12 న పెన్షన్ దారుల యుద్ధభేరి మహాసభను నిర్వహిస్తున్నామని చెప్పాడు.ఈ మూడు నెలల కాలంలో క్షేత్రస్థాయిలో పెన్షన్ దారుల ఉద్యమాన్ని నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ జిల్లా కో కన్వీనర్ పిప్పెర సంజీవ్, మొట్టల దీపక్ పాల్గొన్నారు.

యువతకు క్రీడలు ఎంతో ముఖ్యం

రెంజల్ డిసెంబర్ 11, ప్రభాతవార్త :

యువతకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని వైస్ ఎంపీపీ యోగేష్, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ లు అన్నారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామానికి చెందిన హిందు వాహిని యువతకు ఆదివారం వైస్ ఎంపీపీ యోగేష్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్టు మరియు వాలీబాల్ నెట్టు సామాగ్రిని అందజేశారు. యువకులు విద్య తో పాటు కూడా క్రీడ రంగాల్లో రాణించాలన్నారు. క్రీడలతో యువత యొక్క నైపుణ్యత మరింత మెరుగవుతుందని అన్నారు. మానవ శరీరానికి క్రీడలు కూడా ఎంతో దోదపడతాయని, క్రీడలు ఆడే సమయంలో గెలుపోటములను సహజంగానే తీసుకోవాలన్నారు. ఆట పాటల్లో యువత ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శ్రీకాంత్, సతీష్, లక్ష్మణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నదిలో మృతదేహం లభ్యం

రెంజల్ డిసెంబర్ 11, ప్రభాతవార్త :

కందకుర్తి గోదావరి నదిలో ఒకరి మృతదేహం లభ్యమైనట్ల ఎస్సై సాయన్న తెలిపారు. వివరాల్లోకి వెళితే బోధన్ లోని శక్కర్ నగర్ ప్రాంతానికి చెందిన కార్గే లక్ష్మణ్ 38 సంవత్సరాల వ్యక్తి చేపల వేటకు వెళ్లి, ప్రమాదవశాత్తు నదిలో నీట మునిగిపోయి మృతి చెందినట్లు స్థానికలు తెలిపారు. గోదావరి ఈనెల 8వ తేదీన చేపలు పడడానికి వెళ్లినట్లు మృతుడి భార్య కౌసల్య తెలిపారని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. నదిలో చేపలు పడుతున్నగా సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడిపోవడంతో మృతి చెందడంతో, ఆదివారం మృతదేహం గోదావరిలో తేలి కనిపించడంతో స్థానికులు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

అక్రమ ఇసుక టిప్పర్ల పట్టివేత

రెంజల్ డిసెంబర్ 11, ప్రభాతవార్త :

మండలంలోని నీలా శివార్లో అక్రమంగా తరలిస్తున్నటువంటి రెండు ఇసుక టిప్పర్లను మరియు డోజర్‌ను పటు కున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ సిఐ నేతృత్వంలో రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తు, దాడులు చేయగా రెండు పెద్ద టిప్పర్లను తోపాటు డోజర్ ను కూడా పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. టిప్పర్ యజమానులపై మరియు డ్రైవర్ల పై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించనునట్లు ఎస్సై తెలిపారు.

బాన్సువాడను జిల్లా కేంద్రంగా మార్చాలి

బిచ్కుంద, ప్రభాతవార్త

కామారెడ్డి జిల్లా ,బిచ్కుంద మండల కేంద్రంలో ,భాన్స్ వాడ డివిజన్ను ,జిల్లా కేంద్రంగా మార్చాలని ,అఖిల పక్ష నాయకుల సన్నాహక సమావేశం, నిర్వహించారు. ఈ సందర్భంగా ,బాన్స్ వాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ,కాసుల బాలరాజ్ ,మాట్లాడుతూ ,బిచ్కుంద మండల కేంద్రం నుండి ,జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ,సుమారు వంద కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తుందని, ప్రజలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. బాన్సువాడను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తూ ,బిచ్కుందా ను డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ,కోరుతూ సోమవారం పార్టీలకు అతీతంగా ,ప్రతి ఒక్కరు పాల్గొని ,ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వరకు ,తరలి వెళ్లి తహసిల్దార్ కు ,వినతి పత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఎంపీపీ అశోక్ పటేల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాల్చర్ రాజు, మండల తెరాస పార్టీ అధ్యక్షుడు వెంకటరావు దేశాయ్, మిషన్ కల్లాలి సర్పంచ్ సరస్వతి సంజు పటేల్, బిజెపి మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, జాదవ్ పండరి, తెరాస సీనియర్ నాయకులు హాజీ లక్ష్మణ్, మధ్నూర్ మండల పశు వైద్యాధికారి విజయ్, జుక్కల్ మాజీ సర్పంచ్ బొల్లి గంగాధర్ అరవింద్ సార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి నూతన గృహప్రవేశం

ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త

ఆదివారం రోజు అంకాపూర్ లోని ఆశన్నగారి రాజేశ్వర్ రెడ్డి నూతన గృహప్రవేశములో పాల్గొని ఆర్మూర్ ఎమ్మెల్యే ,జిల్లా అధ్యక్షులు ,పియుసి చైర్మన్ జీవన్, రాజేశ్వర్‌కు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. గృహప్రవేశం సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు బంధువులు మిత్రులు అలాగే ఆర్మూర్ నియోజకవర్గం మిత్రులు గృహప్రవేశంలో పాల్గొని విజయవంతం చేశారు.

పిడిఎస్‌యు రాష్ట్ర కోశాధికారిగా జి.సురేష్

కామారెడ్డి ప్రభాతవార్త

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభలు డిసెంబర్ 7, 8 తేదీలలో హైదరాబాదులో జరిగా యని ఆ సంఘం కామారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు. ఆ రాష్ట్ర మహాసభలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యు బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మించినందుకు కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి.సురేష్‌ను రాష్ట్ర కోశాధికారిగా మహాసభలలో ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తనపై నమ్మకంతో రాష్ట్ర కోశాధికారిగా నియ మించినందుకు బాధ్యతతో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా నుండి రాష్ట్ర నాయకత్వ%శీ% లో చోటు దక్కినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

వృద్ధురాలు అదృశ్యం మిస్సింగ్ కేసు నమోదు

బిక్కనూర్, ప్రభాతవార్త:

వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎల్లవ్వ (56) బుధవారం ఇంటి నుండి వెళ్లి పోయింది. కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కల, బంధువుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించక పోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

బాన్సువాడ ప్రభాతవార్త

తెలంగాణ తల్లి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని వర్ని మండలం కూనిపూర్ అంగన్వాడి కేంద్రంలో పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు డ్రెస్సులు, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది. అనంతరం కూనిపూర్ రాజారెడ్డి మాట్లా డుతూ తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెర వేర్చిన తల్లి సోనియమ్మ పుట్టినరోజు వేడుకలు చిన్నపిల్లల మధ్య ఏర్పాటు చేసి నిండు నూరేళ్లు సోనియా గాంధీ ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ఉండాలని భగవం తుని కోరడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శశికళ, బాన్సువాడ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోయిడి లక్ష్మణ్, అంగన్ వాడి టీచర్ పద్మ, మురళీకృష్ణ సార్,సంగీత టీచర్, గ్రామస్తులు సాయాగౌడ్, రాజేశ్వర్, నారాగౌడ్, వెంకట్‌గౌడ్, పాల్గొన్నారు.

కబడ్డీ శిక్షణా శిబిరం ప్రారంభం

ముప్కాల్, ప్రభాతవార్త :

నిజామాబాద్ జిల్లా స్థాయి (అండర్-16) బాలబాలికల కబడ్డీ కోచింగ్ క్యాంప్‌ను శుక్రవారం రాత్రి ముప్కాల్ మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అందాల లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. చైతన్య యువజన సంఘం ఆధ్వ ర్యంలో ఈ నెల 14వ తేదీ వరకు క్యాంపు కొనసా గుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కే.గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కే గంగాధర్ సాయాగౌడ్, ప్రశాంత్, చంద్రప్రకాశ్, గ్రామ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, జడ్పీ టీసీ బద్దం నర్సవ్వ నర్సారెడ్డి, ఎంపీటీసీ నాయకుడు పద్మ కిషన్, కో-ఆప్షన్ మెంబర్ మునిరోద్దీన్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముస్కు నర్సయ్య, పీడీ రాజ్ కుమార్, ఎస్ఐ ప్రదీప్, సీనియర్ కబడ్డీ క్రీడా కారులు టీ.సాయన్న, గద్దల గంగారం పాల్గొన్నారు.

సర్దార్ రవీందర్ సింగ్‌ను సన్మానించిన నివేదన్ గుజరాతి

ఆర్మూర్ ప్రతినిధి, ప్రభాతవార్త

ఆర్మూర్ పట్టణంలోని జిజి ఫౌండేషన్ కార్యాలయంలో జిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్య క్షుడు లయన్ నివేదన్ గుజరాతి అధ్వర్యంలో ఇటివలే తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్‌గా నియమితులైన సర్దార్ రవీందర్ సింగ్‌కి పూల మాల శాలువాతో ఘనంగా సన్మానిం చడం జరిగిందని నివేదన్ పేర్కొన్నారు. అనంతరం సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాన ఉద్యమ నాటినుండి నేటి వరకు పార్టీలో అనేక పదవులు చేపట్టి కరీంనగర్ ప్రజలకు సేవ చేసానాని అందుకు గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇట్టి క్యాబినేట్ హోదాను తన కూతురి వివాహంలో విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి ఇట్టి హోదాను బహుమతిగా ప్రకటించడం పట్ల హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపినారు. అదేవిధంగా ఇట్టి సన్మానము ఏర్పాటు చేసిన మిత్రులు నివేదన్ ,దయానంద్ లకు కృతజ్ఞత తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్దారి శ్రీనివాస్ ,దాచేపల్లి సంతోష్, మధుసూధన్ పాల్గొన్నారు.